
www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 232 | గురువారం | 6 ఫిబ్రవరి, 2025



## కుంభస్నానం దైవానుగ్రహం

### త్రివేణీ సంగమ స్నానంపై మోడీ

ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు.

.. వివరాలు 2లో



## గొంగడి త్రిషకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

### కోటి రూపాయాల నజరానా ప్రకటన

క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు.

.. వివరాలు 2లో



02

## తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు

కులగణన సర్వే ప్రతులు కాల్చడంపై కాంగ్రెస్ సీరియస్

వివరణ కోరిన అధిష్ఠానం



03

## ఎల్బీనగర్‌లో ప్రమాదం

సెల్లార్ తవ్వుతుండగా పైనుంచి పడ్డ మట్టిదిబ్బలు

అక్కడికక్కడే ముగ్గురి మృతి... మృతులంతా బిహార్ వాసులుగా గుర్తింపు



04

## మళ్లీ స్పీడ్ పెంచిన హైడ్రా

ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత



# దేశం చూపు.. తెలంగాణ వైపు

## కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి



కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

హైదరాబాద్,ఫిబ్రవరి5 : ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో

మిగతా 2 లో

# బీసీ కులగణన సర్వే తప్పుల తడక

పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్

అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి

రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..



04

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు.

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం




02

# రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్

సాయంత్రం వరకు 57శాతం పోలింగ్

క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు

ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సహా పలువురు ప్రముఖులు



## న్యూఢిల్లీలో పగ్గాలు బీజేపీకే

అన్ని సర్వేల్లోనూ బీజేపీకే మొగ్గు

ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన ఆయా సంస్థలు

04



# పెరిగిన బీసీలు

## బీఆర్ఎస్ సర్వేలో 51.03%.. ప్రస్తుతం 56.33%

తగ్గారనే ఆరోపణలు అవాస్తవం

ఓటర్ల జాబితా జనాభా అంచనాకు ఉపయోగపడదు

కులగణన సర్వే చట్టబద్ధం, వివరణాత్మకం

అసెంబ్లీ కమిటీ హాల్లో బీసీ గణనపైపవర్ పాయింట్ ప్రజెంటేషన్

మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

03

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో బీసీల సంఖ్యను తగ్గించి చూపారని ప్రతిప క్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, నిజానికి బీసీ జనాభా పెరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కులగణన సర్వే ప్రామాణికమైనదని, పూర్తిగా శాస్త్రీయ బద్ధమైనదని పేర్కొన్నారు.

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



03

హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి

15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం

అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి

## తప్పుల తడకగా బీసీ కులగణన సర్వే

సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్



02


ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..






# కుంభస్నానం దైవానుగ్రహం





**ప్రయాగరాజ్,ఫిబ్రవరి 5 :** ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్ఛాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు. ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.



## గొంగడి త్రిషకు సీఎం అభినందనలు

హైదరాబాద్,ఫిబ్రవరి 5 : క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు

### కులగణన సర్వే ప్రతులు కాల్చడంపై కాంగ్రెస్ సీరియస్

### వివరణ కోరిన అధిష్ఠానం



కాంగ్రెస్ఎమ్మెల్సీ తీన్మార్మల్లన్న వ్యవహారం ఆ పార్టీలో హాటాపిక్గా నిలిచింది. తరచూ పార్టీకి, ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకం గా మల్లన్న మాటాడుతుండ డంతో నేతలతోపా టు క్యాడర్ లోనూ గందరగోళం నెల కొంది. కాంగ్రెస్ సర్కార్ అత్యంత ప్రతిష్ఠాకంగా తీసుకున్న కులగణన సర్వేను ఆయన తగులబెట్టడంపై అధిష్ఠానం సీరియస్ గా తీసుకుంది. ఇప్ప టికే మల్లన్నకు కాంగ్రెస్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కుల గణన సర్వేను తప్పుబ డుతూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం.. ప్రతులను దగ్ధం చేయడంపై వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసులు పంపింది. మల్లన్న విమర్శలు ప్రజల్లోనూ, ముఖ్యంగా బీసీ వర్గాల్లో సర్వేపై అపోహలను పెం చిందని కాంగ్రెస్ భావిస్తోంది. అందుకే ఆయనపై చర్యలకు సిద్ధమైనట్టు కాంగ్రెస్ వర్గీయులు చెబుతున్నాయి.

### గచ్చీబౌలిలో బెంగాలీ యువతి ఆత్మహత్య

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** హాస్టల్ భవనం పై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సిటిలోని గచ్చిబౌలిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన రితోజీ బసు (22) అనే యువతి.. గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటోంది. బుధవారం హాస్టల్ బిల్డింగ్ పైకి ఎక్కి అక్కడి నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

## దేశం చూపు.. తెలంగాణ వైపు




మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా , 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే ప్రక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట






**హైదరాబాద్, ఫిబ్రవరి 5 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మె?దట వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలూ సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయె?ద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.

## తప్పుల తడకగా బీసీ కులగణన సర్వే

### సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనపై ప్రవేశపెట్టిన నివేదిక తప్పుల తడకగా ఉందని.. పూర్తిగా వాస్తవ విరుద్ధంగా ఉందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే బిల్లు తీసుకొని వచ్చేవారన్నారు. ఓబీసీలపై వలకబోస్తున్న ప్రేమ బయట పడిందని విమర్శించారు. బీసీల లెక్కలను తగ్గించి చూపించారని మండిపడ్డారు. బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తోందని ఆరోపించారు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 52 శాతం బీసీలు అని అప్పుడు కేసీఆర్ చెప్పారని.. ఇప్పుడు బీసీలను 42 శాతానికి తగ్గించారన్నారు. లేస్తే రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరుగుతారని.. కనీసం అవగాహన ఉండాలన్నారు. 10 శాతం ముస్లిం బీసీలు, 36 శాతం హిందూ బీసీలు అని పెట్టారని.. ఇది ఒక భారీ కుట్ర అంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే అని.. ముస్లిం మన్నన పొందడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముస్లిం బీసీలు, హిందూ బీసీలు అంటూ రాజ్యాంగ విరుద్ధమైన అంశాన్ని చేర్చారన్నారు. బీఆర్ఎస్ అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగడం కాదని..చదివితే రాజ్యాంగంలో ఏం ఉందో తెలుస్తుందని వ్యాఖ్యలు చేశారు.

## మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

### ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత



**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# పెరిగిన బీసీలు



- తగ్గారనే ఆరోపణలు అవాస్తవం
- ఓటర్ల జాబితా జనాభా అంచనాకు ఉపయోగపడదు
- కులగణన సర్వే చట్టబద్ధం, వివరణాత్మకం
- అసెంబ్లీ కమిటీ హాల్లో బీసీ గణనపైపవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో బీసీల సంఖ్యను తగ్గించి చూపారని ప్రతిప క్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, నిజానికి బీసీ జనాభా పెరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కులగణన సర్వే ప్రామాణికమైనదని, పూర్తిగా శాస్త్రీయ బద్ధమైనదని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత క్షేత్రస్థాయిలో నిర్వహించిన కులగ ణన ఇదేనని, విపక్షాలు తప్పుడు లెక్కలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని వెల్లడించారు. ప్రతిపక్షాల గణాంకాలన్నీ కల్పితాలేనని చెప్పారు. బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర నోడల్ అధికారి. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిల ఆధ్వర్యంలో కులగణన సర్వేపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. స్పీకర్ గడ్డం ప్రసాద్ పాటు రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్. లోకసభసభ్యుడు మల్లు రవి, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు కోదండరాం, బల్మూరి వెంకట్ తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు.

## పెరిగిన బీసీ జనాభా

వివిధ వర్గాల సామాజిక-ఆర్థిక స్థితిగతులను అంచనా వేసి, సంక్షేమ పథకాలను రూపొందించడా నికి ఈ కులగణన సర్వే ఫలితాలు ఉపయోగపడతా యని మంత్రి ఉత్తమ్ వివరించారు. ఈ విషయంలో ఎవరూ కాంగ్రెస్ సర్కారును సవాల్చేయలేరని, ఈ గణాంకాలే వాస్తవామని మంత్రి స్పష్టంచేశారు. గత గణాంకాలతో పోలిస్తే బీసీ జనాభా శాతం పెరిగిం దని. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన సర్వేలో 51.09 శాతంగా ఉన్న బీసీలు.. ఇప్పుడు 56.33శాతానికి పెరిగారన్నారు. షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ) జనాభా 9.8 ఇక ఇతర కులాల (ఓసిఎస్) జనాభా 21.55శాతం నుంచి 15.79శాతానికి తగ్గిందని తెలిపారు. బీసీ జనాభాపై నిజమైన అధ్యయనం చేయకపోతే విపక్షాలు ఏ గణాంకాల ఆధారంగా సర్వేను తప్పుబ డుతున్నారని ప్రశ్నించారు.'

## సర్వే కోసమే ట్రైన్డ్ స్టాఫ్ నియామకం..

కులగణన సర్వేను ఖచ్చితంగా అమలు చేసేందుకు లక్ష మందికి పైగా శిక్షణ పొందిన సిబ్బందిని నియ మించినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని 94,261 ఎన్యుమరేషన్ బ్లాక్లుగా విభజించిందని, ప్రతి బ్లాక్కు సుమారు. 150 గృహాలను కవర్ చేసేలా మార్క్ చేశారన్నారు. 50 రోజుల్లోనే సర్వే పూర్తయిందని, పట్టణాలను విస్త రించడంతో వలసలు పెరిగి కొత్తగా ఎన్యుమరేషన్ బ్లాక్స్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందన్నారు. అందుకే రెండు దశల్లో సర్వేను నిర్వహించినట్లు తెలిపారు.

మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (నవంబర్ 6 నుంచి 8వ తేదీ, 2024) గృహాలను గుర్తించి రికార్డు చేయడం. రెండో దశలో ప్రధాన డేటా సేకరణ (నవంబర్ 9 నుంచి డిసెంబర్ 25 వరకు, 2024) జరిగిందన్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సైతం సర్వేలో పాల్గొనడం దీని ప్రామాణికతకు అద్దం పడుతుందని తెలిపారు.

## ఓటర్ జాబితా జనాభా అంచనాకు పనికిరాదు

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే ద్వారా సమగ్రమైన డేటాను సేకరించినట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇది భవిష్యత్లో సమర్థవంతమైన పాలనకు దోహదం చేస్తుందని వివ రెంచారు. అందుకే సర్వే అనంతరం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఆధ్వర్యం ఆధ్వర్యంలో లేటెస్ట్ సాఫ్ట్వేర్ సాయంతో డేటా విశ్లేషణ చేపట్టామన్నారు. అంతేకాకుండా, 76.00 87 నుండి డేటా ఎంటి ఆపరేటర్లును నియమించి, 36 రోజుల్లో డేటాను డిజిటలైజ్ చేశారన్నారు. దోషాలను గుర్తించడానికి ఆటోమేటెడ్ ఎర్రర్ డిటెక్షన్ మెకానిజాన్ని సైతం ఉపయోగించినట్లు పేర్కొన్నారు. ఇక ఓటర్ల జాబితా అనేది జనాభాను అంచనా వేసేందుకు ఉపయోగపడదని, అవి ఆధార్ అనుసంధానం లేకపోతే కచ్చితమైన గణాంక్మాణ ఇవ్వలేవని మంత్రి తేల్చిచెప్పారు. గత ఎన్నికల్స్ బీసీల ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకున్నప్పటికీ, అది బీసీ జనాభా గణనకు సరైన ఆధారంగా నిలవడ న్నారు. ఈ సర్వే వివరాలు ప్రభుత్వం సమర్థమైన పాలన అందించేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. ఇది డేటా ఆధారిత పరిపాలనకు మార్గద ర్శిగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే విపులంగా జరిగిందని, విపక్షాల వద్ద నిజమైన గణాంకాలు లేవని తెలిపారు. వారి వాదనలు పూర్తిగా అసత్యం' అని స్పష్టంచేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ... 'ఒకవేళ కొందరు వ్యక్తిగత సమాచారం ఇవ్వకపోయినా, ప్రభుత్వానికి ఇప్పుడు తెలంగాణ గృహాల 'సమగ్ర డేటాబేస్' అందిందని స్పష్టంచేశారు.

# సంగారెడ్డిని డంపింగ్ యార్డు చేసే కుట్ర

**జిహెచ్ఎంసి తీరుతో కలుషితం కానున్న గ్రామాలు**

**నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఉద్యమం**

**మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక**



**హైదరాబాద్,ఫిబ్రవరి5 :** సంగారెడ్డిని మరో జవహర్నగర్ డంపింగ్ యార్డుగా మార్చాలని కుట్ర జరుగుతోందని భాజపా మెదక్ ఎంపీ రఘునందన్రావు ఆరోపించారు. సంగారెడ్డి రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ కలిసి అక్కడి భూములను కలుషితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిశ్రమల వ్యర్థాలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. జిన్నారం, పారా నగర్ గ్రామాలను డంపింగ్ యార్డులుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వమే చెత్తశుద్ధి కోసం 150 ఎకరాలు కేటాయించిందని అధికారులు చెబుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పద్ధతుల్లో వ్యవహరిస్తోందన్నారు. రాత్రికి రాత్రే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. సర్పంచ్లు, ప్రజా ప్రతినిధుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. పట్టణాల చెత్తను గ్రామాలకు తరలిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శుద్ధి పేరుతో నల్లవల్లి ఫారెస్ట్ లో రోజుకి వంద లారీల చెత్త పోసేందుకు జిహెచ్ఎంసి ప్లాన్ చేస్తుందని విమర్శించారు. నలవల్లిలో చెత్త శుద్ధి పనులు ఆపకుంటే అధికారులకు భౌతిక దాడులు తప్పవని జీహెచ్ఎంసీకి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్, రంగారెడ్డి అయిపోయింది ఇప్పుడు పఠాన్ చెరువు మీద పడ్డారా?. అని ప్రశ్నించారు. పట్నం చెత్తను పల్లెలో వేస్తానంటే ఊరుకోబోమని హెచ్చరించారు. దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటున్నారని ఫైర్ అయ్యారు. పటాన్ చెరువు ప్రాంతం ఇప్పటికే కంపెనీలతో కలుషితం అయ్యిం దన్నారు. 2015 లో అప్పటి ప్రభుత్వం దీనికి పర్మిషన్ ఇచ్చిందని రెవిన్యూ అధికారులు చెప్తున్నారు. . అరెస్ట్ చేసిన నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలి.. పచ్చని అడవుల్లో చెత్త వేసి భూములు కలుషితం చేస్తామంటే ఊరుకునేది లేదు. దీన్ని ఉపసంహరించుకోకుంటే నిరసనకు దిగుతాం. పోలీసులతో ప్రజలను బయటపెట్టి పనులు చేపట్టడం సరికాదు . పోలీస్ పహారాలో వేస్తున్న రోడ్లను.. చేస్తున్న పనులను వెంటనే ఆపాలి. లేదంటే ఇక్కడి నుంచి నేరుగా అక్కడికి బయల్దేరుతామని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్స్టలెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైంటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి తేల్చిచెప్పారు. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మొయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు తెలిపారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్ల మంజూరీ రాష్ట్ర పరిధిలోనే ఉన్నందును ఆర్ / బీ డిపార్ట్ మెంట్ వేగంగా అనుమతులు మంజూరీ చేస్తుందని.. కాబట్టి వెంటనే సర్వే, టెండర్ పూర్వ పనులను ప్రారంభించాలని ఆదేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకోని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు 82 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు గుర్తించిన 1690.26 కిలోమీటర్ల రోడ్ల రిపేర్ల పనులను వెంటనే ప్రారంభించేలా టెండర్ పూర్వపక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రూల్స్ పక్రియ పూర్తి చేసి ఇప్పటికే ఏఈఈ లను డీఈఈలుగా ప్రమోషన్లు ఇచ్చామని, ఈ నెలాఖరుకల్లా డీఈఈ, ఈఈ, ఎస్ఈ లకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా కసరత్తు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందన, సీఈ (అడ్మిన్) తిరుమల, సీఈ (స్టేట్ రోడ్స్) మోహన్ నాయక్, వివిధ జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లు ఇతర అధికారులు.

# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

**సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నేతలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** ఎస్సీ ఉప కులాల వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పిడమర్తి రవి, ఖమ్మం జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎంను కలిసి ఎస్సీ వర్గీకరణ ఆమోదం సాహసోపేత నిర్ణయంగా ప్రకటించారు. అందుకు ఎస్సీలు కృతజ్ఞతగా ఉంటారని అన్నారు. రాష్ట్రం లో ఎస్సీల వర్గీకరణ అంశానికి త్వరలో చట్టబద్ధత కల్పిస్తామని సిఎం రేవంత్రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా ఉం డేందుకు వీలుగా చట్టబద్ధత దోహదం చే స్తుందన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలోని ఉప కులాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసిన క్రిమిలేయర్ను తిరస్కరించినట్లు సిఎం చెప్పారు. మంగళవారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ నివేదికపై ప్రకటన చేశారు. వర్గీకరణకు మద్దతు ప్రకటించిన అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఆగాఖన్ మృతి పట్ల సీఎం రేవంత్రెడ్డి సంతాపం

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు, పద్మ విభూషణ్ గ్రహీత ఆగాఖాన్ (88) కన్నుమూశారు. ఆగాఖాన్ మృతి చెందిన విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ ప్రకటించింది. పోర్చుగల్లోని లిస్బన్లో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కాగా ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఇస్మాయిలీ ముస్లింల వారసుడిగా ఆధ్యాత్మిక గురువుగా నియమితులైన కరీం అల్-హుస్సేనీ ఆగాఖాన్ మరణం మానవాళికి తీరని లోటని అన్నారు. గొప్ప సామాజిక వేత్త, మానవతావాదిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందుకున్నారని తెలిపారు. ఆగాఖాన్ నెట్ వర్క్ ద్వారా వివిధ దేశాల్లో ఆస్పత్రులు, విద్యా, సాంస్కృతిక సంస్థలను నెలకొల్పి మానవాళికి తన సేవలను అందించారని గుర్తు చేశారు. పేదరిక నిర్మూలన, వారసత్వ సంపద పరిరక్షణకు, వైద్య సేవలు, విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు మరిచిపోలేనివని, హైదరాబాద్ కేంద్రంగా ఆగా ఖాన్ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో గొప్పవని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆయన జీవితాంతం మానవ జాతి గౌరవం పెంచే ఉన్నత విలువలను ఆచరించారని కొనియాడారు. వారి వారసులకు, కుటుంబసభ్యులకు, అనుచరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సమగ్ర సర్వేపై సిఐడి విచారణ

**సిఎం రేవంత్కు షబ్బీర్ అలీ లేఖ**



**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** భారాస హయాంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేపై సీఐడీ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ లేఖ రాశారు. 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, వాటిపై దర్యాప్తు చేయించాలని కోరారు. ఆ సర్వే ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించారని ఆరోపించారు. పదేళ్ల అధికారంలో ఉన్న భారాస.. సర్వేకి సంబంధించిన గణాంకాలను అధికారికంగా విడుదల చేయలేదన్నారు. 'సమగ్ర కుటుంబ సర్వేలో దాదాపు నాలుగు లక్షల మంది సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల ఆధార్ నంబర్లు, రేషన్ కార్డు వివరాలు, బ్యాంకు సమాచారం, ఎల్పీజీ కనెక్షన్లు, వాహన రిజిస్ట్రేషన్ల సమాచారం, ఇతర వ్యక్తిగత వివరాలతో కూడిన 94 అంశాలతో సమాచారం సేకరించారు. సర్వేకు రూ.100 కోట్లు ఖర్చు చేసినా.. సర్వే నివేదికను మాత్రం అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదు. తద్వారా ఆర్థికపరమైన దర్వినియోగం జరిగింది. రాష్ట్ర ప్రజల సున్నితమైన డేటాను ప్రైవేటు సంస్థలకు విక్రయించి ఉండొచ్చు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని, పౌరుల డేటాను ఇతరులకు బదిలీ చేసినట్లు అనుమానాలు ఉన్నాయి. దర్యాప్తు చేయిస్తే వాస్తవాలు బయటకు వస్తాయి' అని లేఖలో పేర్కొన్నారు.

# పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు

**నిరసన స్వరాలకు పిసిసి చీఫ్ హెచ్చరిక**



**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** కాంగ్రెస్లో ఎంతటివారైనా పార్టీ నియమాలకు కట్టుబడి ఉండాల్సిందేనని, పార్టీ నియమాలు పాటించని వారిపై చర్యలు ఉంటాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్గౌడ్ అన్నారు. గీతదాటితే ఉపేక్షించబోమని అన్నారు. పార్టీ నియమాలు అందరికీ ఒక్కటేనని అన్నారు. గాంధీభవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ కమిటీలో 50-60 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉంటారని తెలిపారు. మెజార్టీలుగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా న్యాయం జరగటం లేదన్నారు.'కులగణన సర్వే కోసం బీసీ సంఘాలు చాలా ఏళ్లు ఎదురుచూశాయి. గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాలి. భవిష్యత్లో జరిగే జనాభా గణనలోనూ కులగణన అంశాన్ని చేర్చాలి. కేంద్రం చేసే జనగణనలో కులగణన కూడా చేస్తానని భాజపా చెప్పాలి. రాష్ట్రంలో 3.66 శాతం మంది మాత్రమే సర్వేలో పాల్గొనలేదు. వివరాలు ఇవ్వనివారు హైదరాబాద్లోనే ఎక్కువగా ఉన్నారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్రమూ చేయని ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేసింది. చేసిన వారిని అభినందించాల్సింది పోయి దుష్ప్రచారం చేస్తున్నారు' అని మండిపడ్డారు.



# బీసీ కులగణన సర్వే తప్పుల తడక

**అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి**

**పార్లమెంట్ వేదికగా రాహుల్ అబద్ధాలు**

**రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..**

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్తావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

# ఎల్బీనగరలో ప్రమాదం

**సెల్లార్ తవ్వుతుండగా పైనుంచి పడ్డ మట్టిదిబ్బలు**

**అక్కడికక్కడే ముగ్గురి మృతి... మృతులంతా బిహార్ వాసులుగా గుర్తింపు**



**హైదరాబాద్,ఫిబ్రవరి5 :** నగరంలోని ఎల్బీనగర్‌లో సెల్లార్ తవ్వకాల్లో అపశృతి చోటు చేసుకుంది. సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కుప్పకూలాయి. ఈ క్రమంలో మట్టిదిబ్బలు పడటంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మట్టిదిబ్బల కింద నుంచి మూడు మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే రెండు గంటల పాటు శ్రమించిన తర్వాత అతికష్టం మీద మూడు మృతదేహాలను వెలికితీశారు. మృతి చెందిన ముగ్గురు బీహార్‌కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు వీరయ్య, వాసు, రాములుగా తెలుస్తోంది. ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఒక్కసారిగా సెల్లార్‌లో మట్టిదిబ్బలు కూలి పెద్ద శబ్ధం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మృతుల్లో ఇద్దరు తండ్రీ, కొడుకులు ఉన్నట్లు గుర్తించారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో పనిచేసే ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. అయితే సెల్లార్ తవ్వకాలు జరుపుతున్న సమయంలో జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే సెల్లార్ తవ్వే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గత కొంతకాలంగా ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో పెద్ద ఎత్తున సెల్లార్ కోసం తవ్వకాలు చేపట్టారు. రాత్రి సమయంలో పెద్ద ఎత్తున పేలుళ్లు జరుపుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోని పరిస్థితి. ఈ సెల్లార్లన్నీ కూడా 40 అడుగుల లోతులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత పెద్దఎత్తున సెల్లార్ల తవ్వకం చేస్తున్నప్పటికీ కూడా జీహెచ్ఎంసీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించారని.. జీహెచ్ఎంసీ అధికారులు పర్మిషన్లు ఇవ్వడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

# రాష్ట్రపతి పట్ల సోనియా వ్యాఖ్యలు

## ప్రివేలజ్ నోటీసు ఇచ్చిన 21మంది ఎంపిలు





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 :** బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. అధికార, విపక్షపార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే.. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం తర్వాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఈ వ్యాఖ్యలపై జాతీయ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీజేపీ సహా ఎన్డీఏ పార్టీలు సోనియా గాంధీని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై 21 మంది బిజెపి ఎంపీలు పార్లమెంటులో ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. ఈ సంఘటన తర్వాత, రాష్ట్రపతి గిరిజన వర్గానికి చెందినవారు కాబట్టి ఆమెను కాంగ్రెస్ సహించలేకపోతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. దేశంలోని అత్యున్నత పదవిలో ఒక సాధారణ, పేదచ గిరిజన మహిళను సహించడంలో, గౌరవించడంలో కాంగ్రెస్ ఉన్నత వర్గాలకు అసౌకర్యంగా ఉందని బిజెపి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు విమర్శిస్తున్నాయి.. అయితే, కాంగ్రెస్ దీనిని బిజెపి కుట్రగా అభివర్ణించింది. వాస్తవానికి బడ్జెట్ సమావేశాలు.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి.. రాష్ట్రపతి ముర్ము ప్రసంగంపై సోనియా గాంధీ మీడియా వేదికగా స్పందిస్తూ..‘ రాష్ట్రపతి చివరి నాటికి చాలా అలసిపోయారు.. ఆమె మాట్లాడలేకపోయారు.. పూర్ ఉమెన్‘ అంటూ పేర్కొన్నార. సోనియా గాంధీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత గందరగోళం చెలరేగింది. సోనియా గాంధీ ప్రకటన తర్వాత, రాష్ట్రపతి భవన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.. సోనియా గాంధీ ఆ వ్యాఖ్యలను అవమానకరమైనదిగా, రాష్ట్రపతి పదవి గౌరవానికి హాని కలిగించేదిగా అభివర్ణించింది. సత్యం కంటే గొప్పది ఏదీ లేదని రాష్ట్రపతి భవన్ పేర్కొంది.. రాష్ట్రపతి ఏ సమయంలోనూ అలసిపోయినట్లు కనిపించలేదు. నిజానికి, ఆమె తన ప్రసంగంలో చేసినట్లుగా, అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడటంలో ఎప్పుడూ అలసిపోమని ఆమె నమ్ముతారు.. ఈ నాయకులకు హిందీ వంటి భారతీయ భాషల జాతీయాలు, ఉపన్యాసాలు తెలియకపోవచ్చు.. అందువల్ల వారు తప్పుడు అభిప్రాయాన్ని

ఏర్పరచుకున్నారని రాష్ట్రపతి కార్యాలయం విశ్వసిస్తోంది. ఏదేమైనా, ఇలాంటి వ్యాఖ్యలు చెడు అభిరుచి గలవి.. దురదృష్టకరం, పూర్తిగా ఆమోదయోగ్యం కానివి.. అంటూ పేర్కొంది. కాంగ్రెస్ రాజకుటుంబం రాష్ట్రపతిని అవమానించేలా వ్యవహరించిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గిరిజనుల గురించి కాంగ్రెస్ ఏమనుకుంటుందో మరోసారి చూపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పూర్ ఉమెన్ అని పిలిచి సోనియా గాంధీ గిరిజనులను అవమానించారు.. అంటూ మోదీ పేర్కొన్నారు. జూలై 2024లో.. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపత్ని అంటూ సంబోధించారు. ఆమెను 'రాష్ట్రపత్ని' అని సంబోధించినప్పుడు సభ లోపల, వెలుపల తీవ్ర గందరగోళం చెలరేగింది. ఆ సమయంలో కూడా, ముర్ము గిరిజన సమాజం నుంచి వచ్చారని? అందుకే కాంగ్రెస్ ఆమెను ఉద్దేశ్య పూర్వకంగా అవమానిస్తోందని బిజెపి ఆరోపించింది. అధిర్ రంజన్ చౌదరిపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేసింది.. అతని ప్రకటన గిరిజన సమాజంలోని అత్యున్నత స్థాయి మహిళను అవమానించిందని పేర్కొంది. అయితే, చౌదరి తన పేలవమైన హిందీని ఉటంకిస్తూ క్షమాపణలు చెప్పారు.. కానీ అతని నేపథ్యం కారణంగా కాంగ్రెస్ ఇలా తరచూ చేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి..

# ఐటి చెల్లింపుదారులకు రేషన్ కట్

## ప్రక్షాళన దిశగా కేంద్రం అడుగులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 :** ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన లబ్దిదారుల్లో అనర్హులను గుర్తించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారుల వివరాలను ఆహార మంత్రిత్వ శాఖతో ఐటీ విభాగం పంచుకోనుంది. తద్వారా ఏరివేత పక్రియ చేపట్టే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చెల్లించని వారికి పీఎంజీకేఏవై కింద పేద కుటుంబాలకు ప్రభుత్వం ఉచిత రేషన్ అందిస్తున్న విషయం తెలిసిందే. 2024 జనవరి 1 నుంచి ఐదేళ్ల పాటు ఉచితంగా ఆహారధాన్యాలు అందించేందుకు కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం రూ.1.97 లక్షల కోట్లు వెచ్చించనుంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి తాజా బ్జడెట్‌లో రూ.2.03 లక్షల కోట్లను ప్రతిపాదించింది. దేశంలో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇందులో కొందరు అనర్హులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో అనర్హుల ఏరివేతకు కేంద్రం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తాజాగా ఓ ఆఫీసు ఆర్డర్‌ను జారీ చేసింది. ఇందులో భాగంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్.. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆహారం, ప్రజా పంపిణీ విభాగం జాయింట్ సెక్రటరీతో సమాచారాన్ని పంచుకోనుంది. ఆధార్, పాన్, మదింపు సంవత్సరం వివరాలను సమర్పిస్తే.. నిర్ణీత మొత్తం కంటే ఆదాయం కలిగిన వారు ఉన్నవారి డేటాను డీజీఐటీ సిస్టమ్స్ అందిస్తుంది. అనర్హుల వివరాల గుర్తింపులో ఈ డేటా కీలకం కానుంది. ఈ గుర్తింపు పూర్తయ్యాక కేంద్రం తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

# రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్

- సాయంత్రం వరకు 57శాతం పోలింగ్
- క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు
- ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సహ పలువురు ప్రముఖులు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(ఆర్ఎన్ఎ): దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది..సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమ తించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలోని బాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ పక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, దిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# న్యూఢిల్లీలో పగ్గాలు బీజేపీకే

**అన్ని సర్వేల్లోనూ బీజేపీకే మొగ్గు**

**ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన ఆయా సంస్థలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 :** న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసింది. కానీ చాణక్య స్ట్రాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్– కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51–60, ఆప్ 10–19, కాంగ్రెస్‌తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది. చాణక్య స్ట్రాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10 నుంచి 19 స్థానాలు, కేకే సర్వేలో మాత్రం ఆప్ 39, బీజేపీ 22, రిపబ్లిక్ పిమార్క్: బీజేపీ 39 నుంచి 49, ఆప్ 21 నుంచి 31, కాంగ్రెస్ పార్టీ 1స్థానం గెలుస్తాయని వెల్లడించింది. సర్వే ప్రకారం పోటీ ఆప్, బిజెపిల మధ్యే సాగింది. కాంగ్రెస్ ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేదని తేలిపోయింది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
గురువారం
6 ఫిబ్రవరి 2025






# స్టోర్ రూమ్, కిచెన్ శుభ్రంగా ఉండాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయం ఆకస్మిక తనిఖీ

**ప్రజానావ, సిరిసిల్ల:** మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయంలోని స్టోర్ రూమ్, కిచెన్ గది నిత్యం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి వద్ద ఉన్న మహాత్మా జ్యోతి భాపులే విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, వసతి గదులు, స్టోర్ రూం, కిచెన్ పరిశీలించారు. ఆహార పదార్థాలు నిల్వ చేసే, అలాగే సిద్ధం చేసే గదులు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం 7 వ, 8వ తరగతి సిలబస్ ఎంతమేరకు పూర్తి అయింది ఆరా తీశారు. అన్ని తరగతుల సిలబస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అన్ని తరగతుల విద్యార్థులతో నిత్యం ఆయా పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని పేర్కొన్నారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా ప్రణాళిక ప్రకారం సిద్ధం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నిర్మూలన దినాన్ని పకడ్బందీగా చేపడుదాం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. భుదవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఫిబ్రవరి 10 నాడు అల్బెండజోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఫిబ్రవరి 10 రోజున ఇంటింటికి వెళ్లి 19ఏళ్లలోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని, ఒకవేళ ఆరోజు మిస్ అయిన పిల్లలకు ఫిబ్రవరి 17 నాడు మాప్ అప్ డే నాడు తప్పక అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సీడీపీవోలు, మెప్మా సిబ్బంది



పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది అంతా భాగస్వాములు కావాలని, ఈ మాత్రలతో సైడ్ ఎఫెక్టులు ఏమీ ఉండవువని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి రజిత మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలను 19ఏళ్లలోపు పిల్లలందరికి వేయాలని, గ్రామాల్లో పట్టణంలో ముందుగా చాటింపు చేయాలని సూచించారు. రెండేళ్లలోపు పిల్లలందరికీ సగం మాత్రను పొడిచేసి నీటితో కలిపి ఇవ్వాలని, 2 నుంచి19 ఏళ్లలోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసి పూర్తిగా నమలమని చెప్పాలని, మాత్రలను ఇచ్చే సమయంలో తాగునీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించినారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూఓ, లక్ష్మీరాజం, డీపీఆర్వో, వీ.శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్, జిల్లా విద్యా శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని రైతు, కార్మిక వ్యతిరేకి

**వ్య.కా.సం. రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**దేశవ్యాప్త నిరసన కార్యక్రమం విజయవంతం**

**ప్రజానావ, కరీంనగర్:** ప్రధాని నరేంద్ర మోడీ రైతు, కార్మిక వ్యతిరేకి అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు కార్మిక లేబర్ కోడ్లను ఏప్రిల్ మొదటి వారం నుంచి అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నదని, అలాగే ప్రస్తుతం జరుగుతున్న కేంద్ర బడ్జెట్ సమావేశంలో కార్మిక వర్గ డిమాండ్లను పరిష్కరించకపోగా.. తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మడానికి సులువు చేస్తూ, బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డీఐలను అనుమతించడం జరిగిందన్నారు. వీటితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కేవలం కొంతమంది కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. అందులో భాగంగానే ప్రతి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గిస్తున్నారని, రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ కు కేవలం రూ. 86వేల కోట్లు కేటాయించారన్నారు. దీంతో కూలీలను పనికి దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి రంగంలో కీలకమైన రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘటిత కార్మికులు అసంఘటితరంగ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా ఈ బడ్జెట్ కనబడుతుందని మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటలను ఉధృతం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.



కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి బుధవారం హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీఫామ్‌ను అందజేస్తున్న కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే**

# దేశంలో బీసీలనే లేకుండా చేస్తారు

- బీసీ కులగణన బూటకపు సర్వే
- సీఎం మాటలకు పొంతన లేదు
- బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్




**ప్రజానావ, కరీంనగర్:** కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో బీసీలనే లేకుండా చేస్తారని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. బుధవారం కరీంనగర్ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు న్యాయంగా రావాల్సిన వాటా కోసం మా ప్రభుత్వం సమగ్ర కులగణన చేసి 42శాతం రిజర్వేషన్ కల్పిస్తాని నమ్మబలికారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఒక బూటకపు సర్వే చేయించి బీసీ జనాభా లెక్కలను తక్కువగా చూపించి అగ్రవర్ణాల పది శాతం రిజర్వేషన్ కాపాడటానికి ఓసీ జనాభా లెక్కలను పెంచారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే లో 51శాతంగా ఉన్న బీసీలు ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వే ప్రకారం 46 శాతానికి కుదించి లెక్కలు చూపడం పూర్తిగా దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. దీనిని యావత్ బీసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. అగ్రకులాల జనాభా సంఖ్యను రెట్టింపు చేసి చూపించి అదే బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఖ్యను పూర్తిగా తగ్గించి చూపడం బీసీలు తట్టుకోలేకపోతున్నారన్నారు. ఎనిమిది శాతం ఉన్న అగ్రకులాల సంఖ్యను డబుల్ చేసి చూయించి బీసీలకు అవకాశాలు రాకుండా అణచివేసే కుట్రలో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిన్న అసెంబ్లీ ప్రవేశ పెట్టిన మొసకారి నివేదిక అన్నారు.

# క్రీడల్లో జాతీయస్థాయికి ఎదగాలి



**ప్రజానావ, నేరడిగొండ :** యువత క్రీడల్లో గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండలంలోని బగ్గారం(బీ) గ్రామంలో భీమన్న జాతర శుభ సందర్భంగా క్రికెట్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారుల కోరిక మేరకు కొద్ది సేపు బ్యాటింగ్ చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు బోథ్ వ్యవసాయ శాఖ అధ్యక్షులు బొడ్డు గంగారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రూప్ల, బోథ్ మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హెమ్లు నాయక్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, పాల శంకర్, నారాయణరెడ్డి, కపిల్ దేవ్, శాకీర్, హసీబ్, అబ్దుద్, ధనరాజ్, ప్రవీణ్, రాథోడ్ శ్రీకాంత్,జలపత్, శంకర్,రమేష్, యువ నాయకులు సద్దాం గ్రామస్తులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

# 10న సీఎంను కలువనున్న మాలి నాయకులు



**ప్రజానావ, ఆదిలాబాద్ :** అఖిల భారతీయ మాలి మహా సంఘం జాతీయ అధ్యక్షుడు విలాస్ రావు పాటిల్ నేతృత్వంలోని 30 మంది తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర నేతలు ఈ నెల 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించనున్నట్లు మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే తెలిపారు. బుధవారం విలేకరుల తెలిపారు. సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపై కృతజ్ఞతగా ఈ నెల 9న ఆదిలాబాద్ లో "మాలి మహా సమ్మేళనం" నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమ్మేళనం అనంతరం ముఖ్యమంత్రిని కలిసేందుకు సావిత్రీబాయి పూలే వారసులు డాక్టర్ దిలీప్ నేవసే, కార్యనిర్వాహక అధ్యక్షులు శివదాస్ మహాజన్, జాతీయ కార్యవర్గ సభ్యులు భగవంత రావు కొట్రంగే, మాలి మహా సంఘం గుజరాత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ రావు ఫూలే, మహారాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజేంద్ర మహాడోలే, మధ్యప్రదేశ్ అధ్యక్షులు కైలాస్ వాగేలా, మహిళా భాగం రాష్ట్ర అధ్యక్షురాలు వినోద నాగోషే, నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు వెళ్లనున్నట్టు చెప్పారు.

# అనుమానాస్పదంగా యువకుడి మృతి



**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల రైల్వే లైన్ పై బుధవారం ఉదయం చంద్రవెల్లి గ్రామానికి చెందిన నంది నరేష్ (30) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుడు నరేష్ కొంతకాలంగా ఆటో డ్రైవర్ గా పని చేసినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం సెంట్రింగ్ పని చేస్తున్నాడని స్థానికులు తెలిపారు. రైలు పట్టాలపై నరేష్ మృతదేహం పడి ఉండడం, అతని ముఖం, చేతులకు మాత్రం తీవ్రమైన గాయాలు ఉండడంతో అతని మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతునికి తల్లిదండ్రులు లేరని, గ్రామంలో ఒంటరిగానే నివసిస్తున్నాడని తెలుస్తుంది. ఈ మేరకు బెల్లంపల్లి జి ఆర్ పి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# తత్కాల్ పత్తి కొనుగోళ్ల నిలిపివేత

**ప్రజానావ, తాండూర్:** వ్యవసాయ మార్కెట్ కమిటీ బెల్లంపల్లి పరిధిలోని రేపల్లె వాడ గ్రామ సమీపంలో ఉన్న రెండు జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు జిన్నింగ్ మిల్లుల్లో పత్తి, పత్తి గింజలు అధికంగా నిలువలు ఉండడంతో తత్కాల్ రిజిస్ట్రేషన్ తాత్కాలికంగా నిలిపివేసినట్టు బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సిద్ధం భాస్కర్ తెలిపారు. పత్తి రైతులు కేవలం 40 క్వింటాళ్ల వరకు పత్తి అనుమతించబడునని, రైతులు సోదరులు ఈ విషయంలో సహకరించాలని కోరారు. రైతులు తొందరపడి చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా తమ పత్తిని అమ్ముకోవాల్సిందిగా ఆయన కోరారు.

# డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ

**ప్రజానావ, కుబీర్:** మండలంలోని చుండి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా డ్రైన్ నిర్మాణానికి మట్టు రవికుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తుందని, ప్రజల సౌకర్యార్థం పనిచేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. నిధులు విడుదల చేసిన ముధోల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సంతోష్, ఆకుల వెంకటేష్, దాసరి సాయినాథ్, దేవర లక్ష్మణ్, దాసరి రవి, పుట్ట హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# నులి నివారణ దినాన్ని విజయవంతం చేయాలి





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ప్రజానావ, ఆదిలాబాద్ :** ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు చెందిన 1 నుండి 19 ఏండ్ల లోపు విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయాలని అన్నారు. 17న మోప్ అప్ డే నిర్వహించి తప్పిపోయిన పిల్లలకు తిరిగి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలే ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం టీబీ నిక్షయ్ శిబీవ్ పై సమీక్షిస్తూ, జిల్లాలో వందరోజుల టీబీ క్యాంపెనింగ్ లో వల్నరబుల్ పాపులేషన్స్ కి వాహనాల ద్వారా ఎక్స్ రే కు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్ మల్వియా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి సుమలత, మెడికల్ ఆఫీసర్లు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగబద్ధంగా చేపట్టాలి

### మాల సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్



**ప్రజానావ, నేరడిగొండ:** ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగబద్ధంగా చేపట్టాలని నేరడిగొండ మాల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడంపై బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలో మాల మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ స్థానిక అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రవేశపెట్టిన వర్గీకరణ బిల్లు పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు నారాయణ స్వామి, జాయింట్ సెక్రటరీ అడెల్లు, జిల్లా బాధ్యులు కుర్మే నారాయణ స్వామి, పోశెట్టి, నవీన్, సుధాకర్, లక్ష్మణ్, మహర్ నాయకుడు అడెల్లు, రాఘవులు అభిలాష్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్‌సభ వాయిదా



**ప్రజానావ, బెజ్జూర్ :** ఎమ్మార్పీఎస్‌ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతుకలు సభ వాయిదా వేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొండ్ర బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో నిర్వహించే సభను వాయిదా వేస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారని అన్నారు. ఈ విషయాన్ని వర్గీకరణవాదులు, మాదిగ సోదరులు గమనించి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. మళ్లీ మందకృష్ణ మాదిగ బహిరంగ సభకు సంబంధించి తేదీ ప్రకటించే వరకు సభ వాయిదా వేయడం జరిగిందన్నారు.

# దేశ జనగణనలో కులగణన జరపాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుచ్చన్న యాదవ్

**ప్రజానావ, కరీంనగర్:** దేశ జన గణనలో కుల గణన దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం జరపాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టర్ కార్యాలయం ఫిర్యాదుల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ భారత దేశములో ప్రజలందరికీ జాతి కుల వర్గ లింగ వివక్ష లేకుండా సమానత్వాన్ని సమాన హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చి కేంద్రంలో సగానికి పైగా ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెరగకుండా ఎప్పటికీ అభివృద్ధి సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాల్లో సంపదలో వికేంద్రీకరణ జరగాలని దేశంలో జంతు గణనలతో పాటు అన్నింటిని లెక్కలు తీయాలని సగానికి పైగా ఉన్న బీసీ కుల ఘన లెక్కలు తీయమంటే కేంద్ర ప్రభుత్వ కుంటి సాకులు సాంకేతిక లోపాలు వస్తాయని చెబుతుందని కానీ అది నిజం కాదని అన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో వెంటనే నిధులు కేటాయించాలని, సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు ఇవ్వాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బుచ్చన్న ప్రభుత్వాన్ని కోరారు.




# జనజీవన స్రవంతిలో కలవండి!




- లొంగిపోతే ప్రభుత్వ ప్రయోజనాలు అందిస్తాం
- పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్

**ప్రజానావ, బెల్లంపల్లి:** రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్,డీసీపీ మంచిర్యాల ఏ. భాస్కర్ తో కలిసి వెళ్లి బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామం జాడి భాగ్య పుష్ప, జాడి వెంకటి మావోయిస్టు దంపతుల తల్లి మల్లమ్మను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్ప తల్లి మల్లమ్మతో పాటు కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిపై సీపీ అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దుప్పట్లు, నిత్యావసర సరకులను పోలీసు అధికారులు అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జాడి పుష్ప,జాడి వెంకటి మావోయిస్టు దంపతులు 1999లో అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వనం వీడి జనంలోకి వచ్చేలా చూడాలని, లొంగిపోతే ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు చేస్తామని మావోయిస్టు పుష్ప తల్లి మల్లమ్మ, అన్న ఆవుల గంగారాంను కోరారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డ్ తో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే అన్నీ ప్రయోజనాలు అందేలా కృషిచేస్తామని సీపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, తాళ్లగురిజాల ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో కాంగ్రెస్ యువకుల చేరిక

**ప్రజానావ, కాగజ్‌నగర్:** పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో హత్తిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు యువకులు బుధవారం బీజేపీ నాయకుడు శేగం రాకేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. వీరికి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు ధోనీ శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ పాల్వాయి సుధాకర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అరిగెల రవి, నెరిపెల్లి వినోద్ కుమార్, పెద్దల సుదర్శన్, గువ్వల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.







# విలేకరిపై ఎక్సైజ్ సీఐ దౌర్జన్యం

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌కు పిర్యాదు

**ప్రజానావ, నిజామాబాద్:** నిజామాబాద్‌లో ఎక్సైజ్ శాఖ ఎస్‌హెచ్‌వో దిలీప్ ఓ విలేకరిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. సదరు పాత్రికేయున్ని తన కార్యాలయంలో నిర్బంధించి, వేధింపులకు గురిచేశారు. గంజాయి, కల్తీ కల్లు, అధికారుల పాత్రపై కథనాలను రాస్తున్నాడని దళిత వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టును తన కిందిస్థాయి సిబ్బంది సహాయంతో పథకం ప్రకారం తన కార్యాలయానికి పిలిపించి, తప్పుడు గంజాయి కేసులో ఇరికించడానికి ప్రయత్నించారు. సదరు పాత్రికేయుడు తన ఫోన్ ద్వారా వీడియో తీసే ప్రయత్నం చేయగా, తన ఫోన్ లాక్కొన్నారు. తన విధులకు ఆటంకం కలిగిస్తున్నావని, పోలీసులకు ఫిర్యాదు చేస్తానని, పోలీసులు వచ్చేవరకు ఇక్కడినుండి కదలొద్దు అంటూ నిర్బంధించినట్టు సదరు విలేకరి వాపోయాడు. తనపై గంజాయి కేసు బనాయించడానికి కుట్రాపన్నారని సదరు విలేకరి లిఖిత పూర్వకంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.




# ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలి

- మాలల హక్కులను అణగదొక్కేందుకే తెరపైకి వర్గీకరణ అంశం
- మాల మహానాడు నాయకులు



**ప్రజానావ, దుబ్బాక:** రాష్ట్రంలో మాలలు ఉన్నతమైన స్థానంలో ఎదుగుతున్నారనే ఉద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలల హక్కులను అణగదొక్కాలని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిందని మాల మహానాడు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టేందుకే ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనను తీసుకొచ్చాయని, వెంటనే వర్గీకరణ అంశాన్ని రద్దు చేయకుంటే దేశ, రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బుధవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్‌పేట్‌లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మలను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తీర్మాన లేఖను పంపడాన్ని ఈ సందర్భంగా తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పొలిట్‌బ్యూరో చైర్మన్ శ్రీరాములు, సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు కాల్వ నరేశ్, దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం, మాజీ కౌన్సిలర్ ఆస యాదగిరి, ఆస కంఠం, స్వామి, అస చిన్న ముత్యం, ఆస రాజశేఖర్, తునికి సురేశ్, మాడుగుల ఎల్లం ప్రభాకర్, రాజు, ఆస భిక్కులు, బావాజీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

SPORTS

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

గురువారం
6 ఫిబ్రవరి 2025





## ఐసీసీ ర్యాంకుల్లో
# అభిషేక్ నెంబర్ 2

ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ అదరగొట్టాడు. తాజాగా ప్రకటించిన ఐసీసీ ర్యాంకుల్లో దూసుకొచ్చాడు. ఏకంగా 38 స్థానాలను మెరుగు పర్చుకొని రెండో ర్యాంక్‌కు చేరాడు. ఇంగ్లండ్‌పై ఐదో టీ20లో సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అభిషేక్ 829 పాయింట్లతో ఉన్నాడు. ఇక అగ్రస్థానంలో సన్‌రైజర్స్ పార్టనర్, ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (855 పాయింట్లు) కొనసాగుతున్నాడు. వీరిద్దరి తర్వాత తిలక్ వర్మ (803), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) ఉన్నారు. ఇంగ్లండ్‌పై ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తి కి ఐసీసీ ర్యాంకుల్లోనూ రివార్డు దక్కింది. మూడు స్థానాలను మెరుగుపర్చుకుని మూడో ర్యాంక్‌కు చేరాడు. విండీస్ బౌలర్ అకీల్ హుసేన్ (707) అగ్రస్థానంలో ఉండగా... అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్లపరంగా ఒకే స్థానంలో ఉన్నప్పటికీ.. దశాంశంలో తేడాతో రషీద్ రెండులో నిలిచాడు. రవి బిష్ణోయ్ (671) నాలుగు ర్యాంకులు ఎగబాకి ఆరో ప్లేస్‌లో ఉన్నాడు. టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను ఐసీసీ అప్‌డేట్ చేసింది. బౌలింగ్ విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. టాప్ -10లో బుమ్రా కాకుండా రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. జడ్డూ (745) తొమ్మిదో ర్యాంక్‌లో నిలిచాడు. ఇక బ్యాటర్ల విషయానికొస్తే.. ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ (895) అగ్రస్థానంలో ఉన్నాడు. టాప్ -10లో కేవలం ఇద్దరు భారత బ్యాటర్లు మాత్రమే ఉన్నారు. యశస్వి జైస్వాల్ (847) నాలుగో ప్లేస్, రిషభ్ పంత్ (739) తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

# రోహిత్, కోహ్లీపైనే అందరి దృష్టి

## తొలి వన్డేలో కీలక మార్పులు!
## నేడు నాగ్‌పుర్ వేదికగా తొలివన్డే

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా భావిస్తున్న భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. ఇరు జట్ల మధ్య తొలివన్డే గురువారం నాగ్‌పుర్ వేదికగా జరగనుంది. టీ20 సిరీస్‌ను 4-1తో నెగ్గిన టీమ్‌ఇండియా వన్డేల్లో కూడా అదే ఆధిపత్యం చలాయించాలని కోరుకుంటోంది. అయితే టీ20ల కంటే భిన్నమైన బ్యాటింగ్ లైనప్‌తో వన్డేల్లో భారత జట్టు బరిలోకి దిగుతుండటం గమనార్హం. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు ఆటగాళ్ల ఫామ్, ఫిటినెస్‌పై ఈ సిరీస్ ద్వారా టీమ్‌మేనేజ్‌మెంట్ ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే ఈ సిరీస్‌లో అందరి దృష్టి నెలకొంది. గత నెలలో జరిగిన రంజీ ట్రోఫీలో కూడా ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విఫలమయ్యారు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ, రోహిత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మాత్రమే వీరిద్దరూ ఆడారు. అందులో రోహిత్ రెండు అర్ధశతకాలు నమోదు చేయగా, కోహ్లీ విఫలమయ్యాడు. మళ్లీ ఇప్పుడు ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోనే వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో ఆడనున్నారు. ఇప్పటికే టీ20ల నుంచి రిటైరైన రోహిత్, కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తమ వన్డే భవిష్యత్తుపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. శుభమన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. వికెట్ కీపర్ స్థానం కోసం కేఎల్? రాహుల్, రిషభ్ పంత్ మధ్య పోటీ నెలకొంది. పంత్ గైర్హాజరీలో 2023 వరల్డ్‌కప్‌లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహించాడు. మిడిల్ ఆర్డర్‌లో కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం కోసం రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ మధ్య పోటీ నెలకొంది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని వన్డే జట్టులో కూడా చేర్చారు. కులదీప్, వరుణ్ చక్రవర్తి ఇద్దరిలో ఒకరికే తుదిజట్టులో చోటు దక్కవచ్చు. ఇక సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బౌలింగ్ బాధ్యతలు పంచుకోనున్నారు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు మ్యాచ్ ఆరంభం కానుంది. వెన్ను నొప్పికి గురైన స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఇక అతడి ప్లేసులో ఇంగ్లాండ్‌తో 5 టీ20ల సిరీస్‌లు అద్భుతంగా రాణించిన.. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకున్నారు.



మరో రెండు వారాల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమ్‌ఇండియా బరిలోకి దిగనుంది. గతేడాది టీ20 ప్రపంచకప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఆసీస్‌తో టెస్టు సిరీస్ సమయంలోనూ సంచలన నిర్ణయం తీసుకుంటాడని వార్తలు వచ్చాయి. అయినా టెస్టులకు గుడ్‌బై చెప్పలేదు. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వీడ్కోలు నిర్ణయం తీసుకుంటాడని సమాచారం. మరోవైపు బీసీసీఐ కూడా భవిష్యత్తు సారథ్యంపై ఆలోచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సీజన్‌తోపాటు వన్డే ప్రపంచ కప్ 2027 కోసం టీమ్‌ను సిద్ధం చేసేందుకు బీసీసీఐ సమాయత్తమవుతోంది. అందులో భాగంగా సీనియర్ల భవితవ్యంపై ఓ స్పష్టత కోరే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. రోహిత్‌తో పోలిస్తే విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ బాగుంటుందని.. మరికొన్నేళ్లు జాతీయజట్టుకు ఆడే అవకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌కు రోహిత్ శర్మ వీడ్కోలు పలికితే అతడి స్థానంలో రెండు ఫార్మాట్లకు కెప్టెన్లను నియమించాల్సి ఉంటుంది. టెస్టులకు జస్‌ప్రీత్ బుమ్రా, రిషభ్ పంత్ రేసులో ఉండగా.. వన్డేలకు శుభ్‌మన్ గిల్, పంత్ ఉన్నట్లు తెలుస్తోంది. యశస్వి జైస్వాల్‌కు సుదీర్ఘ ఫార్మాట్ బాధ్యతలు

## ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం రిటైర్‌మెంట్‌పై రోహిత్ నిర్ణయం?

అప్పగించాలనేవారూ లేకపోలేదు. "గత సెలక్షన్ కమిటీ సమావేశంలోనే రోహిత్‌తో సెలక్టర్లు, బీసీసీఐ బోర్డు సభ్యులు చర్చలు జరిపారు. కాస్త సమయం కావాలని రోహిత్ అప్పుడు చెప్పాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవచ్చు. డబ్ల్యూటీసీ కొత్త సీజన్‌తోపాటు వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలోఉంచుకొని మేనేజ్‌మెంట్ ప్రణాళికలను సిద్ధం చేయనుంది. ప్రతిఒక్కరితో చర్చలు జరిపి భారత జట్టులో మార్పులు తీసుకురావాలనేది బోర్డు అభిమతం. సారథులుగా ఎవరిని నియమిస్తారనేది ఆసక్తికరంగా మారింది. బుమ్రా సారథ్యంపై ఎలాంటి ఇబ్బంది లేకపోయినా.. గాయాల బెడద అతడికి సానుకూలంగా ఉండకపోవచ్చు. అందుకే, నిలకడగా ఉండే ప్లేయర్ వైపు మేనేజ్‌మెంట్ మొగ్గు చూపే అవకాశం ఉంది. రిషభ్ పంత్ బలమైన అభ్యర్థి. అతడితోపాటు యశస్వి కూడా ఈ రేసులో ఉన్నాడు" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.



## విరాట్ కోహ్లీని టీజ్ చేసిన పాట్ కమిన్స్.. వీడియో వైరల్!

భారత స్టార్ విరాట్ కోహ్లీ గత ఆస్ట్రేలియా పర్యటనలో విఫలమైన సంగతి తెలిసిందే. ఈ ఒక్క సిరీస్ మినహా ప్రతిసారీ ఆసీస్‌పై అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. ఇప్పుడు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తోపాటు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి కోహ్లీ సన్నద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో విరాట్‌ను ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ టీజ్ చేసిన వీడియోలు వైరల్‌గా మారాయి. అదేంటి మైదానంలో కోహ్లీని ఒక్క మాట అనలేదు కదా.. ఇదెప్పుడు జరిగిందనే అనుమానం అక్కర్లేదు. ఇది ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తీసిన యాడ్ వీడియో. ఇందులో కమిన్స్ షేవింగ్ చేసుకుంటూ అద్దంలో చూస్తూ ఉంటాడు. ఆ సమయంలో 'హేయ్ కోహ్లీ. నువ్వు ఇప్పటివరకు ఇలా నెమ్మదిగా ఆడటం చూడలేదు. చాలా నెమ్మదిగా ఆడావు' అంటూ వ్యాఖ్యలు చేశాడు. ఆ వీడియోను మీరూ చూసేయండి. ఇప్పటికే ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ సేవలను కోల్పోయిన ఆసీస్‌కు మరో షాక్ తగిలేలా ఉంది. వ్యక్తిగత కారణాలతో శ్రీలంక పర్యటనకు దూరంగా ఉన్న కెప్టెన్ పాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడటం కష్టమేనని తెలుస్తోంది. చీలమండ సమస్యతో బాధ పడుతున్నట్లు ఆసీస్ కోచ్ మెక్‌డొనాల్డ్ వెల్లడించాడు. ఒకవేళ కమిన్స్ గైర్హాజరైతే స్టీవ్ స్మిత్ లేదా ట్రావిస్ హెడ్‌లో ఒకరికి సారథ్యం అప్పగించే అవకాశం ఉంది.

## టీ20ల్లో రషీద్ ఖాన్
# నయా ప్రపంచ రికార్డు
### 632 వికెట్లు పడగొట్టిన పిన్న వయస్కుడు



ప్రపంచ క్రికెట్‌లో తాజాగా ఓ అరుదైన ఘనత నమోదైంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ చరిత్రకెక్కాడు. సౌతాఫ్రికా వేదికగా జరుగుతోన్న టీ20 లీగ్‌లో ఈ రికార్డును సాధించాడు 26 ఏళ్ల స్టార్ క్రికెటర్. ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న రషీద్, పార్ల్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టీ20ల్లో (అంతర్జాతీయ ం లీగ్‌లు) కలిపి 633 వికెట్లను పడగొట్టాడు. ఇందులో అఫ్గాన్ తరఫున మాత్రమే 161 వికెట్లు తీశాడు. మిగిలిన 472 వికెట్లు డొమస్టిక్ క్రికెట్‌తో పాటు వివిధ లీగుల్లో పడగొట్టినవే కావడం విశేషం. ఇదిలా ఉండగా, 461 మ్యాచుల్లో 18.08 సగటుతోనే అత్యధిక వికెట్లను పడగొట్టి రషీద్ ఈ రికార్డును సాధించాడు. అయితే వెస్టిండీస్ మాజీ స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో 582 మ్యాచుల్లో 24.40 సగటుతో 631 వికెట్లు పడగొట్టాడు.

## వరుణ్‌ను తీసుకోవడం మంచిదే : చోప్రా



వరుణ్ చక్రవర్తిని వన్డేల్లోకి తీసుకోవడం మంచి నిర్ణయమని భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా ప్రశంసించాడు. అయితే, అతడిని బెంచ్‌కే పరిమితం చేయొద్దని సూచించాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కించుకున్నాడు. దీంతో అతడిని చివరి క్షణంలో వన్డే సిరీస్‌కు మేనేజ్‌మెంట్ తీసుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ సన్నాహకంగా ఉన్న ఇంగ్లండ్‌తో సిరీస్‌లో రాణిస్తే ఐసీసీ టోర్నీలోకి ఎంట్రీ ఇవ్వడం ఖాయంగానే కనిపిస్తోంది. "వరుణ్ చక్రవర్తి ఎంపిక అద్భుతం. నా టీమ్‌లో అతడికి చోటు కల్పించా. ఫింగర్ స్పిన్నర్ల అవసరం ఉండదు. కానీ, మణికట్టు మాంత్రికులే పెద్ద పాత్ర. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సెలక్టర్లు అతడిని ఎంపిక చేయలేదు. ఇప్పుడు వన్డేల్లోకి తీసుకున్నారు. అతడి ఫామ్‌ను ఉపయోగించుకోవాలనుకోవడం సరైన నిర్ణయం. అయితే, అతడిని బెంచ్‌కే పరిమితం చేయొద్దని కోరుతున్నా. ప్రతి మ్యాచ్‌లోనూ ఆడించాలి" అని చోప్రా తెలిపాడు.

**షమీ విషయంలో..** "ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జస్‌ప్రీత్ బుమ్రా, షమీని తీసుకున్నారు. అర్ష్‌దీప్ సింగ్ మూడో పేసర్. ఇక హార్దిక్ పాండ్య జట్టులో ఉన్నాడు. కానీ, బుమ్రాకు సంబంధించిన గుడ్‌న్యూస్ వచ్చేలా లేదు. అతడి ఫిట్‌నెస్‌పై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. పూర్తిగా తెలియకుండా మనం మాట్లాడుకోకూడదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో నలుగురు పేసర్లు 100 శాతం ఫిట్‌నెస్‌తో ఉండాల్సిందే. కానీ, షమీ విషయంలో నాకు ఇంకా అనుమానాలు ఉన్నాయి. గత మ్యాచ్‌లో మూడు వికెట్లు తీశాడు. కానీ, వన్డేలకు అతడు పూర్తిగా సిద్ధమైనట్లు అనిపించడం లేదు. అందుకే, మరొక పేసర్‌ను స్క్వాడ్‌లోకి తీసుకోవాలని సూచిస్తున్నా. సిరాజ్ వెళ్లే అవకాశం ఉంది" అని చోప్రా వ్యాఖ్యానించాడు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు బుమ్రాకు బ్యాకప్‌గా హర్షిత్ రాణాను బీసీసీఐ సెలక్టర్లు ఎంపిక చేశారు.



## 15 నెలల తర్వాత జో రూట్ ఎంట్రీ..
### భారత్‌తో తొలి వన్డేకు ఇంగ్లాండ్ తుది జట్టు ఇదే

భారత్, ఇంగ్లాండ్ మధ్య వన్డే సమరానికి అంతా సిద్ధమైంది. ఫిబ్రవరి 6న నాగ్‌పూర్‌లో తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు ఇంగ్లాండ్ ఒక రోజు ముందే తుది జట్టును ప్రకటించింది. కొన్నాళ్లుగా టెస్టులపైనే ఫోకస్ పెట్టిన బ్యాటర్ జో రూట్ దాదాపు 15 నెలల తర్వాత వన్డే మ్యాచ్ ఆడనున్నాడు. రూట్ చివరి వన్డే భారత్‌లోనే (ఈడెన్ గార్డెన్స్) ఆడాడు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో నవంబర్ 11న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడాడు. టీమ్‌ఇండియాతో ఐదు టీ20ల సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనే గెలిచిన ఇంగ్లిష్ జట్టు మూడు వన్డే సిరీస్‌లో భారత్‌కు గట్టిపోటీ ఇవ్వాలనుకుంటోంది. ఈ క్రమంలోనే తొలి మ్యాచ్ కోసం బలమైన ఆటగాళ్లతో తుది జట్టును ఎంపిక చేసింది.

**తొలి వన్డేకు ఇంగ్లాండ్ తుది జట్టు**
బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్‌కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టన్, జాకబ్ బెతెల్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, సాకిబ్ మహమూద్.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
8 గురువారం 6 ఫిబ్రవరి 2025
సినిమా CINEMA

# నెట్‌ఫ్లిక్స్‌లో 'పుష్ప 2' హవా.. ఏడు దేశాల్లో టాప్



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'పుష్ప2: ది రూల్'. ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న విడుదలైన ఈ సినిమా థియేటర్‌లలో రికార్డులు నెలకొల్పి చరిత్ర సృష్టించింది. భారీ విజయాన్ని అందుకున్న 'పుష్ప 2' జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లోనూ రికార్డు సృష్టించింది. ఓటీటీలోకి వచ్చిన నాటినుంచి వ్యూస్ పరంగా టాప్‌లో ఉన్న 'పుష్ప 2' తాజాగా ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆంగ్లేతర సినిమాల విభాగంలో 5.8 మిలియన్ల వ్యూస్‌తో నెట్‌ఫ్లిక్స్‌లో రెండో స్థానంలో నిలిచింది. ఇది తెలుగు సినిమాకు దక్కిన అరుదైన ఘనత అని అభిమానులు అంటున్నారు. ఈ వీక్షణల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కామెంట్స్ చేస్తున్నారు. మొదట 3 గంటల 20 నిమిషాల నిడివితో విడుదలైన 'పుష్ప 2'కు అదనంగా ఇటీవల మరో 20 నిమిషాల సన్నివేశాలను జత చేశారు. దీంతో సినిమా నిడివి దాదాపు 3 గంటల 40 నిమిషాలు అయింది. ఇక ఓటీటీ వెర్షన్ కూడా ఇదే నిడివితో అందుబాటులో ఉంది.

### ఎంతో సంతోషంగా ఉంది : అల్లు శిరీష్

'పుష్ప 2' ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇంటర్నేషనల్ ఆడియన్స్ ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రత్యేకించి జాతర ఎపిసోడ్‌కు వారంతా ఫిదా అవుతున్నారు. ఎక్స్ వేదికగా ఆ సీన్స్‌ను షేర్ చేస్తూ చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు. తన సోదరుడి సినిమాకు ఈ స్థాయిలో ప్రశంసలు రావడం ఎంతో సంతోషంగా ఉందని అల్లు శిరీష్ పోస్ట్ పెట్టారు. "పుష్ప2: ది రూల్' ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి విశేషమైన ఆదరణ అందుకుంటున్నందుకు ఆనందంగా ఉంది. ఇలాంటి చిత్రాలు వారి సంస్కృతికి భిన్నమైనప్పటికీ దాన్ని వాళ్లు ఆదరిస్తున్న తీరు ఆశ్చర్యంగా ఉంది" అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు.

# అలాంటి పాత్రలో బాలకృష్ణ చేయడమే విచిత్రం : పరుచూరి గోపాలకృష్ణ



సినీ రంగానికి బాలకృష్ణ చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ ఆనందం వ్యక్తంచేశారు. పరుచూరి పలుకుల్లో భాగంగా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. "పద్మ పురస్కారాలు సామాన్యమైనవి కావు. బాలకృష్ణ కేవలం ఒక నటుడిగానే ఇది సాధించలేదు. ఆయన చేసిన సమాజసేవ, ప్రజా సేవలకు గాను ఈ అవార్డు వరించింది. 50 ఏళ్ల క్రితం తొలిసారి మేకప్ వేసుకున్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు నటుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూనే ఉన్నారు. 2014 నుంచి రాజకీయ సేవ చేస్తున్నారు. హిందూపురంలో ఆయన ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేస్తున్నారో అందరికీ తెలిసిందే. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతోమందికి ఆయన ప్రాణదానం చేస్తున్నారు. ఈ మూడు సేవల కారణంగానే ఆయనకు ఈ అవార్డు వరించిందని నా అభిప్రాయం". "ఒక నటుడిగా బాలకృష్ణ ఎన్నో జానర్ సినిమాల్లో చేశారు. ఈ మధ్యకాలంలో అన్నీ జానర్‌లలో నటించేవారు తక్కువమంది ఉన్నారు. ఆయన సినీ ప్రయాణంలో ఎన్నో గొప్ప విజయాలు చూశారు. చాలా సినిమాలు కమర్షియల్‌గా విజయాన్ని అందుకున్నాయి. 'ఆదిత్య 369'తో అద్భుతాన్ని సృష్టించారు. అలాగే 'సమరసింహారెడ్డి' తెలుగు సినీరంగంలో ఓ సంచలనం. ఫ్యాక్షన్ సినిమాలకు ఓ బాట చూపించిన చిత్రమది. ఆయన్ని అలాంటి పాత్రలో చూపించడానికి చాలా భయపడ్డాం. కానీ, ఊహించిన దానికంటే విజయం సాధించింది. 'తిరుపతి వెంకటేశ్వర కల్యాణం'లో బాలకృష్ణ నారదుడిగా చేశా రు. అలాంటి పాత్రలో ఆయన్ని ఊహించుకోవడమే ఒక విచిత్రం. నందమూరి తారకరామారావు చేసినట్లే ఎన్నో జానర్‌లలో గొప్ప పాత్రలు వేశారు. ఇప్పటికి మూడుసార్లు నంది అవార్డు తీసుకున్నారు. ఇక బసవతారకం ఆసుపత్రి ద్వారా సమాజ సేవ చేస్తున్నారు. మరోవైపు రాజకీ యంగానూ తన మార్క్ చూపించారు. మచ్చలేని రాజకీయ నాయకుడిగా కొనసాగుతున్నారు. అలాంటి వ్యక్తికి పద్మభూషణ్ వచ్చిందంటే ఎంతో ఆనందంగా ఉంది" అని అన్నారు.

# వ్యాపారవేత్తగా కంగనా రనౌత్.. కల నెరవేరిందంటూ పోస్ట్



బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ వ్యాపారరంగంలోకి అడుగుపెట్టారు. ఫుడ్ బిజినెస్ మొదలుపెడుతున్నానని తెలియజేస్తూ తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. 'ది మౌంటైన్ స్టోరీ' పేరుతో హిమాలయాల్లో కేఫ్ ఏర్పాటుచేశారు. ఫిబ్రవరి 14 నుంచి ఇది ప్రారంభం కానుంది. ఈమేరకు రెస్టారంట్ ఫొటోలను నెటిజన్లతో పంచుకున్నారు. సంప్రదాయ హిమాచల్ ఫుడ్‌ను మోడ్రన్ అభిరుచులకు అనుగుణంగా అందించడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటుచేశానని తెలిపారు. "నా చిన్ననాటి కల ఎట్టకేలకు ప్రాణం పోసుకుంది. హిమాలయాల ఒడిలో నా చిన్న కేఫ్. ది మౌంటెన్ స్టోరీ.. ఇదొక ప్రేమకథ" అని ఆమె పేర్కొన్నారు. ఫుడ్ బిజినెస్‌లో ఇప్పటికే పలువురు తారలు రాణిస్తున్నారు. శిల్పాశెట్టి, మలైకా అరోరా, మౌనీరాయ్, రకుల్ ప్రీత్ సింగ్ వంటి తారలకు రెస్టారంట్లు ఉన్నాయి. వర్క్ లైఫ్ విషయానికి వస్తే.. కంగనారనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' ఇటీవల విడుదలైంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారం చేసుకొని ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఇందిరాగాంధీగా కంగనా, జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని జనవరి 17న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ప్రస్తుతం ఆమె మాధవన్‌తో సినిమా చేస్తున్నారు. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ఆ విషయాన్ని తెలియజేస్తూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు.

# కోహ్లీ వీడియో.. ఫ్రాడ్ అంటూ అనుష్క మెసేజ్ : మాధవన్



ముంబయి: ఏఐ టెక్నాలజీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు నటుడు మాధవన్. ఆ టెక్నాలజీ కారణంగా ఎదురయ్యే సమస్యలపై ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దానివల్ల గతంలో తాను ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నానని అన్నారు. "ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. అతడి నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుంచి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫ్రాడ్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్ మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని మాధవన్ తెలిపారు. 'షైతాన్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు మాధవన్. ప్రస్తుతం ఆయన 'అదృష్టశాలి', 'టెస్ట్', 'దే దే ప్యార్ దే 2', 'కేసరి చాప్టర్ 2', 'ధురందర్' చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారు. వీటితోపాటు కంగనా రనౌత్‌తో కలిసి మరో సినిమా కోసం వర్క్ చేస్తున్నారు. ఆయా చిత్రాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి. వరుస సినిమాలతో బిజీగా ఉండటంపై ఇటీవల ఆయన మాట్లాడారు. కెరీర్ విషయంలో తాను ఎంతో సంతోషంగా ఉన్నానని అన్నారు. నచ్చిన స్క్రిప్టులు ఎంచుకుంటూ ముందుకుసాగుతున్నానని అన్నారు. "ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లు కొనసాగడం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతోమంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. వారి అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేస్తోంది. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.

# నా జీవితంలో అసూయకు తావులేదు : సమంత



తన మాజీ భాగస్వామి కొత్త బంధంలోకి అడుగు పెట్టడంపై నటి సమంత మాట్లాడారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెకు రిలేషన్‌షిప్ నుంచి బయటకు వచ్చి జీవితంలో ముందుకు సాగడంపై ప్రశ్న ఎదురైంది. దీనిపై స్పందిస్తూ.. "దాని నుంచి బయటకు వచ్చేందుకు ఎంతో శ్రమించాను" అని బదులిచ్చారు. అనంతరం విలేకరి.. "మాజీ భాగస్వామి కొత్త బంధంలోకి అడుగుపెట్టినందుకు మీరు ఏమైనా అసూయ పడుతున్నారా" అని ప్రశ్నించగా.. " నా జీవితంలో అసూయకు తావులేదు. నా జీవితంలో అది భాగం కావడాన్ని కూడా అంగీకరించను. అసూయే అన్ని చెడులకు మూలమని భావిస్తా" అని సమాధానం చెప్పారు. అలాంటి వాటి గురించి తాను పెద్దగా ఆలోచించనని అన్నారు. మాజీ భాగస్వామి గురించి సమంత మాట్లాడటం ఇదేమీ తొలిసారి కాదు. 'సిటడెల్: హనీ బన్నీ' ప్రమోషన్స్‌లోనూ ఆమె మాట్లాడారు. "అవసరం లేకపోయినా మీరు అత్యధిక మొత్తంలో దేని కోసం ఖర్చుపెట్టారు?" అని ఆ ప్రాజెక్ట్ కోస్టార్ వరుణ్ ధావన్ ప్రశ్నించగా "నా మాజీకి ఇచ్చిన ఖరీదైన కానుకలు" అని బదులిచ్చారు సమంత. "ఎంత ధర ఉంటుంది?" అని అడగ్గా "కాస్త ఎక్కువే.. ఇక కొనసాగిద్దాం" అంటూ ముగించారు. అయితే ఆ వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. అంతకుముందు కరణ్ జోహార్ షోలో మాట్లాడుతూ తను, మాజీ ఒకే గదిలో ఉంటే.. దగ్గరలో కత్తులు ఉండకపోవడం మంచిది అని అన్నారు. వర్క్ లైఫ్ విషయానికి వస్తే.. సమంత ఇటీవల 'సిటడెల్: హనీ బన్నీ' ప్రాజెక్టుతో అలరించారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన ఈ ప్రాజెక్టులో వరుణ్ ధావన్, సమంత జంటగా నటించారు. 80-90ల కాలంలో సమాజంలో మహిళల పరిస్థితి ఏంటనేది అందులో చూపించారు. హనీ పాత్రలో సమంత మెప్పించారు. కుమార్తె నదియాను రక్షించుకొనే తల్లి పాత్రలో కన్పించారు. స్వీయ నిర్మాణంలో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను కొన్ని నెలల క్రితం అనౌన్స్ చేశారు. దీంతోపాటు 'రక్త్ బ్రహ్మాండ్' అనే సిరీస్‌లోనూ నటిస్తోంది.

# సినిమా హిట్‌కు అదే ముఖ్యం : ఖుషీ కపూర్



దివంగత నటి శ్రీదేవి చిన్న కుమార్తెగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్. ఆమె నటించిన తాజా చిత్రం 'లవ్‌యాపా'. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గత చిత్రం నుంచి నేర్చుకున్న పాఠాలను ఖుషీ పంచుకున్నారు. థియేటర్‌లో సినిమా విడుదలవుతుంటే ఒత్తిడి సహజమేనన్నారు. "సినిమా హిట్ కావాలంటే దాన్ని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడం ముఖ్యమని అర్థం చేసుకున్నా. మార్కెటింగ్ పరంగా చూసుకుంటే ఈ చిత్రం యూత్‌ను ఎక్కువ ఆకర్షిస్తుంది. ఈ సినిమాకు ఎలాంటి మార్పులు అవసరం లేదు. యువత ఈ సినిమాను ఆదరిస్తారని నేను కచ్చితంగా నమ్ముతున్నాను. 16 ఏళ్ల లోపు వారికీ 'లవ్‌యాపా' నచ్చుతుంది. అయినా ప్రతి సినిమా అందరికీ నచ్చేలా తీయలేం కదా. తొలి సినిమా (ది ఆర్చీస్ చిత్రాన్ని ఉద్దేశిస్తూ) కంటే ఇప్పుడు చాలానే నేర్చుకున్నాను. కథల ఎంపికలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నా" అని చెప్పారు. ఈ చిత్రబృందంతో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని వెల్లడించారు. 'లవ్‌యాపా' ఓటీటీలో కాకుండా థియేటర్‌లలో విడుదలవుతుందని.. ఈ విషయంలో కాస్త ఒత్తిడి ఉందని ఖుషీకపూర్ అంగీకరించారు. "ట్రైలర్ విడుదల సమయంలో ట్రైలర్, కొన్ని పాటలను బిగ్ స్క్రీన్‌పై చూసినప్పుడు నిజంగా వణికిపోయాను. మొదటిసారి నన్ను అలా చూసుకొని ఆనందించా. బాక్సాఫీస్ నంబర్లకు సంబంధించిన అంశం కాబట్టి సహజంగా ఒత్తిడి ఉంటుంది. ఇక, థియేటర్ విడుదలను పరిగణనలోకి తీసుకునేటప్పుడు ఇతర ఎన్నో అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది. కలెక్షన్లు రావడానికి నావంతు కృషి చేస్తాను" అని ఖుషీ తెలిపారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే'. నేటితరం యువతీ యువకుల ప్రేమ కథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్ యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు.